REGD. No. H 18 విడిప్రతి 0-25 పై. 7-7-67 శుక్రవారం

New Arrivals to Nellore
Pioneer
TAPE RECORDERS
3 Speed- 4 track- no belts
Unit Imported, individual Motors
Price very Moderate.
రెడ్డి అండ్ రెడ్డి
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోన్: 666

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 27

నెల్లూరు శిల్పామహల్‌లో
మార్కోపోలో
ది మెగ్నిఫిషియంట్
(సినిమాస్కోప్ కలర్)
ఆదివారము 9-7-67 తేది ఉదయం 9-30 గం. ఆటతో ప్రారంభం

జిల్లారాజకీయాలలో విశేష పరిణామం

# "నీవేతప్పు..."!

## తమనూ స్వజనంగా స్వీకరించమని ముఖ్యమంత్రివద్దకు రాయబారం- సంప్రతింపులకు తేదీనిర్ణయం

నమ్మితేనమ్మండి లేకుంటేపోండి — గతవారంలో జిల్లా రాజకీయాలకు సంబంధించి విశేషమైన పరిణామమొకటి పొడసూపింది. శ్రీ ఆనం సంజీవ రెడ్డిగారు, సమితి అధ్యక్షులు, కొందరు శాసనసభ్యులు కలసి ముఖ్యమంత్రివద్దకు ఒక రాయబారం నడిపారే, దానికి విశేషమైన రాజకీయ ప్రాధాన్యత వున్నట్లు పరిశీలకులు చెప్తున్నారు. అతిశయంగావుంటుందో ఏమోకాని, వీరి రాయబారం "నీవేతప్పు...." అనే ధోరణిలో జరిగిందనికూడా అంటున్నారు.

వీరి రాయబారం పర్యవసానంగా, చర్చలకై ముఖ్యమంత్రి జిల్లాలోని విప్లవవర్గనాయకులకు 'సమ్మన్' చేసినట్లు తెలుస్తున్నది. ఈ చర్చల స్వరూప స్వభావాలు, పర్యవసానం ఇప్పుడే తెల్పడం తొందరపాటుగావుంటుంది.

సంజీవరెడ్డిగారిరాయబారం ఒక జిల్లా వున్నతాధికారిమీద ఫిర్యాదుకై వుద్దేశించబడిందని గతవారం వూహించాము. ఇది నిరాధారంకాదుగాని; రాయబార ప్రధానోద్దేశ్యంమాత్రం యిది కాదని తెలిసింది. రాయబారం ముఖ్యంగా రాజకీయమేనని తెలిసింది.

కాబోలు జి. ప. పాలనగురించి, జిల్లా అధికారినిగురించిఏదోచెప్పుకున్నట్లున్నారు. ఈరాయబారవర్గంవారు తర్వాతవరుసబెట్టి అందరు మంత్రులను కలసుకున్నట్లున్నారు. అక్కడ ఏమేమి చెప్పుకున్నారో తెలియదు. వారికి, బహుశా, రాజకీయ విషయాలు కాకుండ, పరిపాలనా

# సామరస్యం సాధ్యమా?

సంజీవరెడ్డిగారు ముందుగా తాను మాట్లాడో, లేక శాసనసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డిగారిచేత మాట్లాడించో, తమ రాయబారానికి ముఖ్యమంత్రి అనుమతి పొందారు. జిల్లాలోని తమ సమితుల అధ్యక్షులను, శాసనసభ్యులను వెంటబెట్టుకొనిపోయారు. ఇద్దరుతప్ప, తక్కిన అధ్యక్షులు; కావలి, గూడూరు శాసనసభ్యులు రాయబార వర్గంలో వున్నారు. పోయినవారందరూ మౌనప్రేక్షకులుగా కూర్చోగా, సంజీవరెడ్డి, పులి వెంకటరెడ్డిగారలు మాత్రం చెప్పదలచుకున్నది చెప్పారట.

పి. సి. సుబ్బారెడ్డిగారు మంత్రివర్గంలో చేరిపోయినతర్వాత, ముఖ్యమంత్రి తమను వేరుగా చూడవలసిన అవసరంలేదని; తమనూ స్వజనంక్రిందనే పరిగణించవలసిందని కోరారట. ముఖ్యమంత్రిగారూ దానికి సంసిద్ధత తెల్పుతూ; పరీక్షా సమయంలో తన అండన నిల్చినవారున్నారని, వారిని పిలిపించి మాట్లాడగలనని; తన స్థానాన్ని బలపరచుకొనుటకు తానూ కొందరి సహకారం తీసుకోవలసివచ్చిందని ఇప్పుడు అందరూ సహకరిస్తే తాను నిష్పాక్షిక నిర్మల పరిపాలనను యివ్వగలనని చెప్పారట. ఇక పులి వెంకటరెడ్డిగారు

విషయాలు నివేదించుకొని వుంటవచ్చునని వూహిస్తున్నారు. అందరి మంత్రుల విషయం ఏమోగాని, పి. వి. రాజుగారు మాత్రం కాస్త వీరికి—అంటే, వీరివర్గానికి—అనుకూలురంటారు. పి. సి మంత్రిత్వం విషయంలో, తర్వాత కొన్నివిషయాల్లో రాజుగారిపాత్ర కొంత ఎక్కువగానే వున్నదంటారు.

రాయబారం తర్వాత ముఖ్యమంత్రిగారు ఈ విషయమై బెంచురామానాయుడుగారితో సంప్రదించారని; జి. సి కొండయ్య ప్రభృతులుకూడా ముఖ్యమంత్రితో మాట్లాడారని; అందరూ హైదరాబాదులోనే వున్నారుకాబట్టి జి. ప. చైర్మన్ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారిని మాత్రం 20 తేదీకి హైదరాబాదుకు రమ్మన్నారని, 19 తేది బయలుదేరిపోతున్నారని తెలుస్తున్నది. ఆ సమయానికి సంజీవరెడ్డి ప్రభృతులుకూడా పోవచ్చు.

ఇదీ సంగతి.

ఇక, ఈ సామరస్యం సాధ్యమా? సాధ్యమైతే ఏ ప్రాతిపదికమీద సాధ్యం? అనే ప్రశ్నలు జిల్లారాజకీయవర్గాలలో పరిశీలించబడుతున్నవి. ముఖ్యమంత్రిగారు ఇరువర్గాలవారిని తన స్థాయిలో సమానంగా ఆదరించే అవకాశంవుంటె వుండవచ్చు గాని; జిల్లాలో ఇరువురూ సన్నిహితమయ్యే వీలున్నదా అనేది ప్రశ్న. జిల్లాపరిషత్తు ఇటీవలి రెండు సమావేశాల్లో చైర్మన్ వ్యతిరేకవర్గం అవలంబించిన అల్లరిధోరణినిబట్టి ఈ అనుమానం సహేతుకమే అవుతున్నది. రాజీ అంటే ఏ విషయాల్లో? విప్లవవర్గంవారు జిల్లా పరిషత్తును వదలుకుంటారా? ఆనంవారు సెంట్రల్ బ్యాంకును,

—తరువాయి 8 వ పేజీలో

# హైదరాబాదు పుకార్లు

* బ్రహ్మానందరెడ్డిగారిని కాంగ్రెస్ అధ్యక్షతకు పంపాలని ప్రయత్నం?
* వి. బి. రాజు రివిన్యూమంత్రిత్వంపట్ల అసంతృప్తి-కాంగ్రెస్ కార్యదర్శిత్వానికి సాగనంపాలని సంకల్పం?



ఆంధ్రకాంగ్రెస్ రాజకీయాల్లో చరిత్ర పునరావృత్తంకావడం కొత్తేమీకాదు. కాని మళ్ళీ అదేవిధంగా అచ్చెక్కలోనే జరుగుతుందని యెవరైనాచెబితే విశ్వసించడం కష్టమవుతుంది.

ఉదాహరణకి చూడండి: కామరాజ్ స్థానే కాను బ్రహ్మానందరెడ్డి కొత్త కాంగ్రెస్‌అధ్యక్షుడు అవుతారని, ఇందుకు ఢిల్లీలోవున్న మర్రి చెన్నారెడ్డి, హైదరాబాదులోనున్న వల్లూరు బసవరాజు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఇక్కడ రాజకీయవర్గాల్లో తాటాగా వినవస్తున్న పుకారు.

కామరాజ్‌గారి నూర్యుడు అస్తమించడం, ఇందిరాగాంధీగారి తారాబలం ప్రవర్ధమానమవుతూవుండడం చూస్తూనే వున్నాము. ఈనాడు కాంగ్రెస్‌లో ఆమె స్థానం అప్రతిహతంగావుంది. ఆమె ఎవరిని ఎందుకు ఎప్పుడు చేరదీస్తారో, దూరంచేస్తారో ఎవరికీ అంతుపట్టకుండా పోతున్నదని, అధికారమంతా ఆమెలోనే కేంద్రీకృతమైపోయిందని ఢిల్లీనుండివచ్చిన

—తరువాయి 2 వ పేజీలో

## ఆహ్వానము

### శ్రీ కృష్ణ ధర్మరాజ భీమార్జున నకుల సహదేవ
### *** ద్రౌపదీదేవిగారల బ్రహ్మోత్సవములు ***
### గూడూరు

గూడూరు శ్రీ ధర్మరాజస్వామివారి తిరునాళ్ళు 9-7-1967 తేది ఆదివారము నుండి 31-7-1967 తేది సోమవారము వరకు ఉభయకర్తలు, దాతలు, భక్తుల సహాయముతో 22 రోజులు బాణవేడుక, విద్యుద్దీపాలంకరణ, హరికథ పురాణాది కాలక్షేపములతో అతివైభవముగ జరుగును. భక్తులెల్లరు విచ్చేయప్రార్థన.

**అర్జునుని తపస్సు (తపసుమాను), అగ్నిగుండము, ఉత్తర గోగ్రహణము, రారాజుయుద్ధము (దుర్యోధనుని వధ)మున్నగు ఉత్సవములు ప్రత్యేకాకర్షణలతో జరుపబడును.**

ఈ ఉత్సవములు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకొని పద్దెనిమిది సంవత్సరముల తర్వాత జరిపించబడుచున్నవి. ఈ తిరునాళ్ళ కార్యక్రమము జయప్రదముగ జరిపించుటకు భక్తులు, ఉత్సాహవంతులు భూరివిరాళములు దేవస్థానం కమిటీవారికి పంపప్రార్థన.

18-7-67 తపసుమాను
23-7-67 ఉత్తరగోగ్రహణం
26-7-67 దుర్యోధన వధ
27-7-67 అగ్నిగుండము

కార్యదర్శి, ఉత్సవ కమిటీ,
ధర్మరాజస్వామివారి దేవస్థానం,
గూడూరు, నెల్లూరుజిల్లా.

